

keratam.in
www.digital.keratam.in
కెరటం
బుధవారం, 07 జూన్ 2023
08

## పరిశ్రమల హబ్‌గా

# తెలంగాణ

## దేశానికే దిక్సూచిగా నిలిచిన పోరాటాల గడ్డ



- పరిశ్రమల స్థాపనకు ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- పారిశ్రామిక ప్రగతి వివరణలో ప్రభుత్వ విప్ రేగా



**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

సాధించుకున్న స్వరాష్ట్రంలో విద్యా ఉపాధి కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి మార్గాలు చూపడంతో పాటు అనేక పరిశ్రమలకు శ్రీకారం చుట్టడం పారిశ్రామిక హక్కుగా తెలంగాణ రాష్ట్రం ఒక ప్రత్యేకమైన ఖ్యాతిని సంపాదించు కుందని చదువుకున్న యువత వచ్చిన అవకా శాన్ని అందిపుచ్చుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగా లని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆకాంక్షించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఆద్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని నవభారత్ లో నిర్వహించిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు పరిశ్రమలు స్థాపించాలంటే ఒక్కో కార్యాలయం చుట్టూ, అలాగే బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన పరిస్థితి నుంచి నేడు 15 రోజుల్లో సులభంగా అన్ని అనుమ తులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతరంగా చేయడంతో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. పెట్టుబడులు రావాలంటే ఆషామాషి కాదని, అందుకు తగిన సెక్యూరిటీ ఉండాలని, నేడు మన రాష్ట్రంలో అలాంటి సెక్యూరిటి ఉంది కాబట్టే పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకొస్తున్నారని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు శాంతి భద్రతలు, సౌకర్యాలు, రాయితీలతో పాటు నీరు, బొగ్గు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు నేడు రాష్ట్రంలో కల్పిస్తున్నామని చెప్పారు. అవకాశాలకు స్వర్గధామం మన జిల్లా అని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం చేపట్టిన పారిశ్రామికీరణ వల్ల ప్రపంచ దేశాలు, సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొస్తున్నా యని చెప్పారు. మన రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ అందించాలన్న విజన్ ముఖ్యమంత్రి కాబట్టే నేడు పోటీపడి అభివృద్ధిని సాధించేందుకుఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత, మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని చెప్పారు. మన జిల్లాలో పరిశ్రమలు స్థాపనకు కావాల్సిన అన్ని వనరులున్నాయని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిందే తడవుగా

**మిగతా 2లో...**

### టీఎస్పీఎస్సీ లో జరిగిన అవినీతిపై

## సీబీఐ విచారణ జరిపించాలి

- బీఎస్పీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి
- అరెస్టు చేసిన బీఎస్పీ నాయకులను వెంటనే విడుదల చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



4

### పట్టణ పేదలకు

## ఉపాధిహామీకి ఉద్యమిద్దాం

- ప్రజలకు కనీస వసతులు కల్పనకు పోరాడుతుంది కమ్యూనిస్టులే
- 'రాజాగర్జన బహిరంగసభకు భారీగా తరలిరావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



4




(మొదటి పేజీ తరువాయి)

అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. టిఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు రూ. 22,956 కోట్లుతో 429 యూనిట్లు ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని,తద్వారా 11,099 మందికి ఉపాధికల్పించినట్లు చెప్పారు. టి ఐడియా పథకం క్రింద రాష్ట్ర ఏర్పాటు నుంచి మార్చి మాసాంతం వరకు 274 యూనిట్లుకు రూ.26.29 కోట్లు రాయితీలు మంజూరు చేశామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీలు ఏర్పాటు చేసిన 368 యూనిట్లుకు రూ.24.06 కోట్లు, ఎస్టీలు ఏర్పాటు చేసిన 1010 యూనిట్లుకు రూ.47.37 కోట్లు, విభిన్న ప్రతిభావంతులు ఏర్పాటు చేసిన ఒక యూనిట్కు 4 లక్షలు మంజూరు చేసినట్లు ఆయనస్పష్టం చేశారు.

కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి విద్యా,ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి నేడు పల్లెలు, పట్టణాలు అద్భుథంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. సాధించిన ప్రగతిని తెలియచేసేందుకు ప్రభుత్వం తెలంగాణరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 2వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపన వల్ల వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. సులభతర అనుమతి విధానం, పరిశ్రమలకు రాయితీలు కల్పించడంతో పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతర మైందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్ర మేనని స్పష్టం చేశారు. ఇల్లందు శాసన సభ్యులు హరి ప్రియ మాట్లా డుతూ అభివృద్ధి జరగా లంటే పారిశ్రామిక రంగం చాలాముఖ్యమని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి ఎన్నో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టేమన్నారు. స్వాతంత్రం సిద్ధించి మన దేశానికి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా అభివృద్ధి చెందిన దేశం గానే చెప్తున్న మని చెప్పారు. మన దేశం చైనా దేశం జిడిపి వృద్ధి రేటు ఒకే విధంగా ఉండే దని నేడు చైనా అన్ని రంగా ల్లో ప్రతి సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పారిశ్రామిక విధాన వల్ల మనదేశంలో అత్యధిక జీడీపీ ఉన్న రాష్ట్రం గా మన రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. గతంలో పవర్ హాలిడే పరిశ్రమలు మూతపడ్డాయని, నేడు విద్యుత్తునిరంతరాయంగా అన్ని రంగాలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారింది అన్నారు.











జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల ప్రస్తావాన్ని పూర్తిచేసుకుని పదవ సంవత్సరంలోకి అడిగి పెడుతున్న రాష్ట్రం దేశంలోనే యువరాష్టమన్నారు ప్రగతిలో దిక్సూచిగా ఆదర్శంగా ప్రతి రంగంలో నిలుస్తుందని తెలిపారు నేడుపరిశ్రమలు సాధించిన ప్రగతి ఘనంగా నిర్వహించుకుంటున్నా మన్నారు రాష్ట్రంలో గణాంకాలు పరిశీలిస్తే టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిన పదిహేను రోజులు అనుమతి మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి తల మానికంగా నిలిచిన సింగరేణి, బిటిపిఎస్, నవభారత్ కెటిపిఎస్ బిపిఎల్ ద్వారా పెట్టుబడులు ద్వారా ఉపాధి లభించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్తు మంచినీరు వంటి సౌకర్యాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయని తెలిపారు పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాట్లుచేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సీతారాం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు కేటీపీఎస్ 5, 6 దశల సీఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్వరాష్ట్రంలోనే చెరువులకు మహర్దశ

- **మిషన్ కాకతీయతో పునరుద్ధరణ**
- **సీఎం కేసీఆర్ పాలనలో రైతాంగానికి న్యాయం...**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

స్వరాష్ట్రంలోనే చెరువులకు మహర్దశ వచ్చిందని, మిషన్ కాకతీయతో పునరుద్ధరణతో రైతన్నలకు ఎంతో మేలు జరిగిందని, సీఎం కేసీఆర్ పాలనలో రైతాంగానికి న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తన గ్రామమైన కుర్నవల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8వ తేదీ నాడు ఊరూరా చెరువుల పండగ ఏర్పాట్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది, అక్కడ జరుగుతున్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీ నాడు జరిగే ఊరురా చెరువుల పండుగను గ్రామపంచాయతీలు నీటిపారుల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని చెరువు వద్ద కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములై కావాలని కోరారు. ఉమ్మడి పాలనలో పూడిక నిండి , కట్టలు దెబ్బతిని శిథిలమైన చెరువులో స్వరాష్ట్రంలో మహర్దశ వచ్చింది సీఎం కేసీఆర్ పాలనలోనే రైతాంగానికి న్యాయం జరిగింది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మిషన్ కాకతీయ పథకానికి అంకురార్పణ చేసి చెరువులు, కుంటలను పునర్దించారన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో లోని అన్ని చెరువులు ఎండాకాలంలోనూ జలకళతో ఉట్టి పడుతున్నాయని చెప్పారు. చెరువులు బాగుంటేనే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు గత ప్రభుత్వాలు గత పాలకులు అభివృద్ధిని పట్టించుకునే పాపను పోలేదు అన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు.



# భవిష్యత్ బిఆర్ఎస్‌దే..

- సీఎం కేసీఆర్‌తోనే సమగ్ర అభివృద్ధి
- కార్యకర్తలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష
- బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి
- అభివృద్ధి సంక్షేమం గురించి గడపగడపకు వెళ్లి వివరించాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- భవిష్యత్ కార్యాచరణపై ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం



**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

భవిష్యత్ బిఆర్ఎస్‌దేనని, సీఎం కేసీఆర్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, కార్యకర్తలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని, బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, తెలంంగాణ రాష్ట్రంలో అందుతున్న అభివృద్ధి సంక్షేమం గురించి గడపగడపకు వెళ్లి వివరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కిన్నెర కళ్యాణ మండపం నందు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రత్యేక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వెళ్లి వివరించాలని సూచించారు. అభివృద్ధిని చూసి ఇతర పార్టీలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని వాటికి బుద్ధి చెప్పాలని కోరారు. బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో సాధించిన





ప్రగతినే ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం పాటుగా ఇతర మౌలిక వసతులకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చాలా అద్భుతంగా కొనసాగుతున్నాయని వారు వివరించారు. నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని గుర్తు చేశారు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేదెందుకు పార్టీ శ్రేణులు కష్టపడాలన్నారు.






# అదిరేటి స్టెప్పు మీరేస్తే..

- కళాకారులతో కలిసి డాన్స్ చేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- చప్పట్లు.. ఈలలతో మారుమోగిన సభా ప్రాంగణం..

**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని నవభారతి స్కూల్ ఆడిటోరియం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదికపై కళాకారులతో కలిసి డాన్స్ చేస్తూ అందరిని ఉత్సాహపరిచారు. కళకారుల పాటకు లయబద్దంగా నృత్యం చేస్తూ.. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరినీ కేరింతలు కొట్టించారు. చప్పట్లు.. ఈలలతో సభా ప్రాంగణం మారుమోగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుతో పాటు డీపీఆర్వో శీలం శ్రీనివాసరావు కూడా డాన్స్ చేశారు.





## బడిబాట కార్యక్రమం

# ప్రచారంలో జాస్తి ఆచరణ నాస్తి

**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్వహించే బడిబాట కార్యక్రమం ప్రచారంలో జాస్తి ఆచరణలో నాస్తి అన్న చందంగా కొనసాగుతుందని పిడియస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వీ అన్నారు. ఇల్లందు పట్టణం ఎల్లన్న విజ్ఞాన భవన్లో మంగళవారం జరిగిన పి డి యస్ యూ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడి ఈడు పిల్లల ను బడిలో చేర్పించాలనే లక్ష్యంతో నిర్వహించే ఈ కార్యక్రమం అంగు ఆర్భాటా లతో నిర్వహించినప్పటికీ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను తీసుకురావడంలో వైఫల్యం చెందుతుందని వారు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల కారణంగా విద్యారంగం బ్రష్టు పట్టిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసౌకర్యాల నడుమ ఉపాధ్యా యులు లేకుండా కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు విస్మరించే విషయాన్ని గమనించకుండా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు లేరనే సాకుతో 4600 పాఠశాలలు మూసివేసి విద్యారంగాన్ని ప్రాథమిక స్థాయిలోనే గొంతు నొక్కి వేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వానికి విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేయాలని,ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేసి వాటిని ప్రభుత్వమే నడిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు యనగంటి వంశవర్ధన్,భానోత్ నరేం దర్ డివిజన్ నాయకులు పార్థసారథి,సాయి,గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు ఉపాధిహామీకి ఉద్యమిద్దాం

- ప్రజలకు కనీస వసతులు కల్పనకు పోరాడుతుంది కమ్యూనిస్టులే
- 'రాజాగర్జన బహిరంగసభకు భారీగా తరలిరావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం పట్టణంలో విస్తృత ప్రచారం



**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గ్రామీణ ఉపాధి హామీపథకం తరహాలో పట్టణ ఉపాధి చట్టం చేయాలనీ కేంద్రంపై పోరాడేందుకు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. జూన్ 11న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం, ప్రగతినగర్, బూడిదగడ్డ, ఫ్యూన్ బస్తి, చిట్టిరామవరం, మెషెన్ కాలనీ, ఎస్పీబి నగర్, పాతకొత్తగూడెం తదితర బస్తీల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, కేంద్ర, రాష్ట్ర పాలకుల ఎన్నికల హామీల అమలు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి పాలనలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమాలర్కులకు బిజెపి అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. హిందుత్వ ఎజెండాతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ బ్రస్టుపట్టిస్తున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, కార్మిక చట్టాలను రద్దుచేసి వారి హక్కులను కాలరాస్తున్నారని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలతో ప్రజల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పోడు భూముల సమస్య, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యను ఏండ్లు గడుస్తున్నా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో రాష్ట్ర స్థాయి ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలు, సంఘాలకతీతంగా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, సత్యనారాయణాచారి, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ తదితరులు పాల్గొన్నారు.





## టీఎస్పీఎస్సీ లో జరిగిన అవినీతిపై

# సీబీఐ విచారణ జరిపించాలి

- బీఎస్పీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి
- అరెస్టు చేసిన బీఎస్పీ నాయకులను వెంటనే విడుదల చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

టీఎస్పీఎస్సీ లో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని,ప్రస్తుత టీఎస్పిఎస్సీ సభ్యులను తొలగించిన తర్వాతే గ్రూపు-1 పరీక్షలు నిర్వహించాలని,టీఎస్పిఎస్సీ కార్యాలయం ఎదుట



శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడం హేయమైన చర్య అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.సోమవారం హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన బీఎస్పీ నాయకులను విడుదల చేయాలనే డిమాండ్ తో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీసు సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ లో పేపర్ లీకేజీ జరిగి 35 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను తొలగించకుండా మళ్ళీ వాళ్ళ తోనే పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని అన్నారు.అయినా ప్రభు త్వం మొండిగా వాళ్ళతోనే పరీక్షలు నిర్వహించడం సరైంది కాదన్నారు. 35 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డ టీఎస్పీఎస్సీ వ్యవహారం పై ముఖ్య మంత్రి కేసీఆర్ ఇప్పటికీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఈ లీకేజీ కుంభకోణంలో కేసీఆర్ కుటుంబ సభ్యుల పాత్ర ఉందని ఆరోపించారు. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడి, కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణపై గవర్నర్ స్పందించి టీఎస్పీఎస్సీ లో కొత్త సభ్యులను నియమించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,జిల్లా కార్యదర్శులు చెనిగారపు నిరంజన్ కుమార్, మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం

# నూతన అధ్యక్షునిగా షేక్ దస్తగిరి



**శామ్, జూన్06(కెరటం ప్రతినిధి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 2023-24 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుని గా షేక్ దస్తగిరి, కార్యదర్శిగా లగడపాటి రమేష్, ట్రేసరర్గా చెరుకు శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు పూర్వ అధ్యక్షులు మన్నెం జవహర్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 8 గంటలకు కొత్తగూడెం క్లబ్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సమస్త సభ్యుల జనరల్ బాడీ సమావేశం మన్నెం జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా కోనేరు పూర్ణ చందర్ రావు పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఏర్పడి 57 సంవత్సరాలు అయిందని, క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం లు నిర్వహించామని, ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నామని అన్నారు. ఎన్నుకున్న నూతన బాడీ ఈ సంవత్సరంలో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. 57 సంవత్సరాలుగా క్లబ్ లో కొనసాగుతున్న అముదాల వేంకట నర్సయ్య తో పాటూ గా సీనియర్స్ సభ్యులూ పాండురంగారావు, మోడెమ్ మోహనరావు, మైనేని మోహనరావు, కోనేరు పూర్ణచందర్ రావు, కూర శ్రీధర్, పల్లపోతు వాసు, శశికిరన్, కుక్కడపు వెంకన్న, పోతుకుచ్చి ప్రభాకర రావు, లకు శాలువా ల తో సన్మనిచడం జరిగింది. నూతన కమిటీ కీ శుభాకాంక్షలు తెలిపారు.